క్లుప్తంగా

విద్యుత్ సమస్య పరిష్కారం



నూతన ట్రాన్స్‌ఫార్మర్‌కు పూజ చేస్తున్న సర్పంచు వరప్రసాద్

పాములపాడు: మండలంలోని తుమ్మలూరు గ్రామంలో రెండు సంవత్సరాలుగా వేధిస్తున్న విద్యుత్ సమస్య శనివారం పరిష్కారమైంది. సర్పంచు వరప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ, బీసీ కాలనీల్లో ట్రాన్స్‌ఫార్మర్ సమస్యతో రెండు సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జెడ్పీటీసీ జ్యోతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి విషయాన్ని ఏఈ అబ్దుల్ అబీద్ దృష్టికి తీసుకెళ్లడంతో 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌లు రెండు మంజూరు చేశారు. వీటిని శనివారం పూజ చేసి ప్రారంభించారు. అలాగే అవసరమైన ప్రదేశంలో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు.

ముచ్చుమర్రి ఎస్ఐగా జయశేఖర్



పగిద్యాల: నందికొట్కూరు రూరల్ సర్కిల్ పరిధిలోని ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా ఆర్. జయశేఖర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ నాగార్జున బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఆదోని త్రీ టౌన్ ఎస్ఐగా పనిచేస్తున్న జయశేఖర్ బదిలీపై ముచ్చుమర్రికి వచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయమన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించడంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు.

నాటుసారా బట్టీల ధ్వంసం

ఆత్మకూరు: డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రీనివాసరావు యాదవ్ హెచ్చరించారు. పట్టణంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ సర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఆత్మకూరు సీఐ నాగభూషణం యాదవ్, ఎస్సై కృష్ణమూర్తి యాదవ్, ఎక్సైజ్ సీఐ నాయుడు తమ సిబ్బందితో కలిసి సిద్ధాపురం గ్రామ సమీపంలో ఈ ఆపరేషన్ నిర్వహించామన్నారు. రెండు ప్రదేశాలలో 900 లీటర్ల బెల్లం ఊట, 20 లీటర్ల నాటుసారా ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేశామన్నారు. దాడుల్లో వెలుగోడు ఎస్సై ప్రసాద్‌యాదవ్, పాములపాడు ఎస్సై అశోక్, కొత్తపల్లి ఎస్సై హుస్సేన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో వాటర్ ట్యాంక్ క్లీనింగ్



ట్యాంకు శుభ్రం చేస్తున్న కూలీలు

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలంప్రాజెక్ట్ కాలనీకి నీటిని సరఫరా చేసే ఫిల్టర్ హౌస్ ప్రాంగణంలో ఉన్న స్టోరేజ్ ట్యాంక్ పరిశుభ్ర పనులను ఎమ్మెల్యే శిల్పా తన సొంతనిధులతో చేపట్టారు. నిధుల లేమితో గత రెండేళ్లుగా ఈ ట్యాంక్‌ను శుభ్రపరచకపోవడంతో స్వచ్ఛమైన నీరు ప్రజలకు అందడం లేదు. దీనిపై స్పందించిన అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్ , శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు శిల్పా చక్రపాణిరెడ్డి తన సొంత నిధులతో కూలీలను పెట్టి ట్యాంక్‌ను మూడు రోజుల పాటు పనిచేయించి శుభ్రం చేయించారు. శనివారం శ్రీశైలం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు భరత్‌రెడ్డి శిల్పా చక్రపాణిరెడ్డి తరఫున కూలీలకు రూ.25 వేల నగదును అందజేశారు.

కొత్తపల్లిలో 'వికసిత్ భారత్'

కొత్తపల్లి: మండలంలో శనివారం ఆయాశాఖల అధికారులు వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించారు. నందికుంట గ్రామంలో సర్పంచు నిత్యలక్ష్మీదేవి, కొత్తపల్లిలో లక్ష్మీదేవిల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఓ కె.మహేష్, ఏపీఎం పుల్లయ్య, పశువైద్యాధికారి భువనేశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక గురువులకు ఆహ్వానం



ఆహ్వానపత్రిక, అక్షితలను అందజేస్తున్న దృశ్యం

శ్రీశైలం: భారత ప్రభుత్వం అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా రామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ పంపిన ఆహ్వాన పత్రిక, అక్షితలు శనివారం శ్రీశైలంలోని ఆధ్యాత్మిక గురువులకు అందాయి. శ్రీశైలంలోని జగద్గురు పీఠాధిపతి చెన్నసిద్ధరామ శివాచార్య మహాస్వామీజీతో పాటు శ్రీదత్త మౌనస్వామి ఆశ్రమ గురువు శివస్వామికి దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు చేతుల మీదుగా ఆహ్వానపత్రం, చిత్రపటం, అక్షితలను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక రామసేవకులు గిరిధర్, చెన్నకేశవ, చదువుల శ్రీను, హనుమాన్‌నాయక్, రామకృష్ణ, ఆత్మకూరు వీహెచ్‌పీ అధ్యక్షులు సుదర్శన్, మురళీధర్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఆధునిక వైద్యం

- వెలుగోడులో రూ.6.10తో సీహెచ్‌సీ నిర్మాణం
- అందుబాటులో 30 పడకలు, 65 రకాల వైద్య పరీక్షలు
- కార్పొరేట్‌కు దీటుగా వైద్య సదుపాయాలు



వెలుగోడు: గతంలో ఏదైనా ప్రమాదం జరిగితే వెలుగోడు వైద్యశాలలో ప్రథమ చికిత్సకు తప్పా ఎలాంటి ఉపయోగం ఉండేది కాదు. ప్రతి చిన్న వైద్యానికి కూడా నంద్యాల, కర్నూలుకు రెఫర్ చేసేవారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పరిస్థితి మారింది. వెలుగోడు పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రూపురేఖలు మారిపోయాయి. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చొరవతో సీహెచ్‌సీకి నూతన భవనాలు వచ్చాయి. సుమారు రూ.6.10 కోట్ల నిధులతో పట్టణంలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను నిర్మించడంతో మండల ప్రజలకు సకల సౌకర్యాలతో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది.

అందుబాటులో 65 రకాల పరీక్షలు

సీహెచ్‌సీని అక్టోబర్‌లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రారంభించడంతో రోగులు వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు పరుగులు తీయాల్సిన పని లేకుండా పోయింది. పూర్తి స్థాయిలో వైద్యులొచ్చారు..అన్ని రకాల మందులు అందుబాటులోకి వచ్చాయి. 65 రకాల పరీక్షలు ఉచితంగా చేసేందుకు డయాగ్నొస్టిక్ సెంటర్ సైతం ఏర్పాటు చేశారు. 30 పడకలు మంజూరు చేసింది. కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా ప్రభుత్వ వైద్యశాలను తీర్చిదిద్దడంతో స్థానికులు అంతా ఇక్కడే వైద్యసేవలు పొందుతున్నారు.

స్పెషలిస్టు వైద్యుల నియామకం

గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో వెలుగోడు ప్రాంతం అభివృద్ధిలో ఎంతో వెనుకబడింది. నల్లమల సమీపంలో ఉన్న వెలుగోడు మండలవాసులు వైద్యపరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణంలో సీహెచ్‌సీ ఉన్నా సౌకర్యాలు లేక ఇక్కడి వైద్యులు కర్నూలు లేదా నంద్యాలకు రెఫర్ చేసేవారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో వైద్యశాలలో మార్పులు చోటు చేసుకున్నాయి. 30 పడకలతో నూతనంగా భవనం ఏర్పాటు చేయడంతో ఇక్కడే అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. గైనకాలజిస్ట్, అనస్తీషియా, జనరల్ మెడిసిన్, పిడియాట్రిక్, ఇలా ఏడుగురు స్పెషలిస్టు వైద్యులు ఆసుపత్రిలో ఉన్నారు.



నూతనంగా నిర్మించిన వెలుగోడు సీహెచ్‌సీ

గుండెజబ్బుకు రూ.40 వేల ఇంజెక్షన్

గుండెజబ్బులకు సంబంధించి అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వేసేందుకు ప్రభుత్వం సీహెచ్‌సీలో రూ.40 వేలు విలువ చేసే ఇంజెక్షన్ అందుబాటులో ఉంచింది. ఎవరైనా గుండెపోటుకు గురైతే ఈ ఇంజెక్షన్ ఉచితంగా వేస్తారు. అలాగే ప్రమాదాల బారిన పడిన వారిని వేరే చోటకు రెఫర్ చేయకుండా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐసీయూలో అత్యవసర చికిత్సలు అందిస్తున్నారు. వైద్యసేవలు అందుబాటులోకి రావడంతో ఈ ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు స్థానికులు కృతజ్ఞతలు చెబుతున్నారు.



ఆసుపత్రిలో పరికరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిల్పా(ఫైల్)

వైద్యానికి ఇబ్బంది లేదు



వెలుగోడు ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నాయి. రక్తపరీక్షలు చేస్తున్నారు. బెడ్లు, ఆసుపత్రి పరిసరాలు చాలా శుభ్రంగా ఉన్నాయి. ఏ ఇబ్బంది లేదు. ప్రైవేట్ ఆసుపత్రి కంటే సీహెచ్‌సీనే బాగుంది. **– మేతే లక్ష్మీ దేవి, గుంతకందాల**

నంద్యాలకు వెళ్లేవాళ్లం



ఏదైనా జబ్బు చేసినా, కాన్పులు చేయించాలంటే నంద్యాలకు వెళ్లాల్సి వచ్చేది. అర్ధరాత్రి వేళల్లో అవస్థలు పడి దూరాభారం వెళ్లాల్సి వచ్చేది. ప్రభుత్వం వెలుగోడు పట్టణంలోనే కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో ఐదు, పది నిమిషాల్లో ఆసుపత్రికి వెళ్తున్నాం. ఇక్కడ అన్ని రకాల వైద్యం అందుబాటులో ఉంది. చాలా సంతోషంగా ఉంది. ఆసుపత్రిని బాగు చేయించిన ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు **– గద్వాల వెంకటేశ్వర్లు, వెలుగోడు**

సిజేరియన్లు కూడా చేస్తున్నాం



గర్భిణులకు సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలనే చేస్తున్నాం. పరిస్థితి క్రిటికల్‌గా ఉంటే ఇక్కడే సిజేరియన్ కూడా చేస్తున్నాం. గర్భిణులకు అవసరమైన అన్ని పరీక్షలు, బాలింతలకు కావాల్సిన వసతులు ఆసుపత్రిలో ఉన్నాయి. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారు. ఓపీ కూడా గతంలో కంటే ఇప్పుడు డబుల్ అయ్యింది. **– డాక్టర్ వేణుగోపాల్**

17న అంతర్ రాష్ట్ర బండలాగుడు పోటీలు

కొత్తపల్లి: ఈనెల 17న మండల కేంద్రంలో అంతర్ రాష్ట్ర స్థాయి బండ (6.6 పండ్లలోపు) లాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు రమణారెడ్డి, శ్రీనివాసులు యాదవ్, సీ.శ్రీనివాసులు యాదవ్, లింగారెడ్డి శనివారం తెలిపారు. శ్రీశ్రీశ్రీ తాండవ మల్లేశ్వరస్వామి తిరునాల సందర్భంగా బైరెడ్డి సిద్ధార్థరెడ్డి యువసేన, గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఈ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీలలో పాల్గొను వృషభాల యజమానులు 17న ఉదయం 7.30 గంటలలోపు రూ.500 ప్రవేశరుసుము చెల్లించి పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు దాత శాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యుజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అందజేస్తారన్నారు. రెండో బహుమతి రూ.30 వేలు జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, మూడవ బహుమతి రూ.20 వేలు సీఎం ఆగ్రో ఏజెన్సీ, స్వరాజ్ ట్రాక్టర్ షోరూమ్ వారు, నాల్గవ బహుమతి రూ.10 వేలు సింగిల్ విండో చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి, ఐదవబహుమతి రూ.5వేలు గజ్జల వెంకట రమణ యాదవ్, ఆరవ బహుమతి రూ.3వేలు తెలుగు అశోక్‌లు ఇవ్వనున్నట్లు వివరించారు. పూర్తి వివరాలకు 9177069826, 7093873824, 6305585189, 8247224985 నంబర్లను సంప్రదించాలన్నారు.

15న మకరజ్యోతి ఉత్సవం

ఆత్మకూరు: పట్టణంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామిదేవాలయంలో మకర సంక్రాంతి సందర్భంగా స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం తెలిపారు. ఈ నెల 15న అయ్యప్పస్వామి దేవాలయంలో మకరజ్యోతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 5 గంటలకు గణపతి హోమం, 7 గంటలకు స్వామివారికి నవవిధ అభిషేకం, 9.30 గంటలకు మంగళహారతి, తీర్థప్రసాదాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సాయంత్రం 6.30కు మకర జ్యోతి ప్రజ్వలన తో పాటు స్వామివారికి ఆభరణాలతో మంగళదర్శనం, 7.30 నుంచి 9.30 వరకు పడి పూజ కార్యక్రమాలు, భజనలు, మహామంగళహారతి నిర్వహిస్తున్నామన్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పగిద్యాల: సంక్రాంతి తిరునాలను పురస్కరించుకుని మండలంలోని పడమర ప్రాతకోట అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర, నందీశ్వరస్వామి దేవాలయం ఆవరణలో ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ తదితర స్థానాలలో నిలిచిన ఆరుగురికి నగదు పారితోషికాలను అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఉత్సవ కమిటీ సభ్యులు కన్సొలేషన్ బహుమతులను నందికొట్కూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు రమేష్ నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేయించారు. ముగ్గుల పోటీల నిర్వహణకు సహకారం అందించిన స్కాలర్స్ స్కూల్ కరస్పాండెంట్ కాలూరు శివప్రసాద్, చిలుకల శేఖర్‌రెడ్డి, మల్లికార్జున గోవెరో టెక్నాలజీ స్టాఫ్‌కు కమిటీ బృందం అభినందనలు తెలిపారు. అనంతరం తిరునాల ఆహ్వాన కరపత్రాలను రిలీజ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంబటి శివశంకర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, పుల్లారెడ్డి, నారాయణ, సురేంద్ర, కురువ మల్లయ్య, కొట్టం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని తాటిపాడు గ్రామంలోని శ్రీవీరభద్రస్వామి ఆలయం వద్ద ఆనందోత్సాహాల మధ్యన ముగ్గుల పోటీలను నిర్వహించారు. గ్రామానికి చెందిన 20మంది మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ముగ్గులను పరిశీలించిన సర్పంచ్ వంగల లక్ష్మిదేవి మొదటి, ద్వితీయ, తృతీయ విజేతలను ఎంపిక చేసి వారికి బహుమతులను అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న వారందరికీ కన్సొలేషన్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వీరారెడ్డి, రాయపుపెద్దరంగారెడ్డి, అంబిరెడ్డి, వంగల కృష్ణారెడ్డి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముడే మానవాళికి ఆదర్శం

వెలుగోడు: శ్రీరాముడే మానవాళికి ఆదర్శమని టీటీడీ జిల్లా కార్యనిర్వాహకుడు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో వేల్పనూరు గ్రామంలో వెలసిన అంకాల పరమేశ్వరి దేవస్థానంలో ఈ నెల 9వ తేదీ ప్రారంభమైన ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఎస్. వెంకటేశ్వర్లు వినిపించిన ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి, హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు ఉదారు రామలింగేశ్వర రెడ్డి, అర్చకులు సురేంద్ర శర్మ, నానిశర్మ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి పోటీలు

పగిద్యాల: ఆడుదాం.. ఆంధ్ర క్రీడోత్సవాలలో భాగంగా ఈనెల 10 నుంచి స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి క్రీడాపోటీలు ప్రశాంతంగా ముగిశాయి. శనివారం పగిద్యాల-3, నెహ్రూనగర్-2 క్రికెట్ ఫైనల్ పోటీల్లో తలపడ్డాయి. నిర్ణీత 10 ఓవర్లలో నెహ్రూనగర్- 2 జట్టు 118 రన్స్ చేయగా నాగస్వామి 50 రన్స్ కొట్టి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం లక్ష్య ఛేదనలో బ్యాటింగ్‌కు దిగిన పగిద్యాల -3 జట్టు నిర్ణీత పది ఓవర్లకు 86 పరుగులు మాత్రమే చేయగలిగింది. విజేతగా నిలిచిన నెహ్రూనగర్- 2 జట్టు నియోజకవర్గ పోటీలలో పాల్గొనున్నట్లు ఎంపీడీఓ వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ, పీఈటీలు శ్రీధర్‌కుమార్, చంద్ర, క్రీడాశ్రీ పీతాంబరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ కార్యాలయం ప్రారంభం

జూపాడుబంగ్లా: మండలకేంద్రమైన జూపాడుబంగ్లాలో సీఐటీయూ కార్యాలయాన్ని సీఐటీయూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు యేసురత్నం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం రిబ్బన్‌కట్‌చేశారు. సుధాకర్, కర్ణ, నాగన్న, నరసింహ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారం చేసుకుంటే తప్పకాదా?



టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన శిలా ఫలకాలపై మాజీ ఎమ్మెల్యే బుడ్డా చిత్రాలు

మహానంది: టీడీపీ నాయకులు ప్రచారం చేసుకుంటే లేని తప్పు వైఎస్సార్‌సీపీ నేతలు చేస్తే తప్పయ్యింది. నాడు టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసుకున్న శిలాఫలకాలపై అప్పటి ఎమ్మెల్యేల చిత్రాలను వేయించుకోగా.. అది తప్పు కాదన్నట్లు ఈనాడు కథనం ప్రచురించి మరోసారి పచ్చ పార్టీకి వత్తాసు పలికిందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మహానంది మండలం గాజులపల్లె, బుక్కాపురం, అబ్బీపురం గ్రామాల్లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి శుక్రవారం రూ. 1.80 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన శిలాఫలకాల్లో ముఖ్యమంత్రిని గౌరవిస్తూ సీఎం జగన్‌మోహన్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఉన్న ఫోటోలను ముద్రించారు. అయితే ఈ విషయాన్ని తప్పుపడుతూ ఓ పత్రికలో కథనం ప్రచురించడం హాస్యాస్పదంగా మారింది. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో గ్రామాల్లో ప్రజాధనంతో, ప్రభుత్వ నిధులతో చేసిన పనుల శిలాఫలకాలపై అప్పటి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఫోటోలు ఉన్న విషయాన్ని మరిచారా అంటూ పలువురు విమర్శిస్తున్నారు. టీడీపీ వారు ఏమైనా సొంత నిధులతో పనులు చేశారా అంటూ పల్లె ప్రజలు చర్చించుకుంటున్నారు.

క్రీడా నైపుణ్యం ప్రదర్శించాలి



క్రికెట్ మ్యాచ్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

ఆత్మకూరు: క్రీడాకారులు క్రీడా నైపుణ్యం ప్రదర్శించాలని ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి అన్నారు. పట్టణంలోని ఈడెన్ గార్డెన్‌లో జరుగుతున్న కేపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ను శనివారం ఎమ్మెల్యే తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేపీఎల్ క్రికెట్‌మ్యాచ్‌లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందదాయకమన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని, గెలుపు, ఓటమిలను సమానంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్ మీర్, రాజమోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ కురుకుంద శంకర్‌రెడ్డి, విజయచౌదరి, విజయ్, సుల్తాన్, రమణ, నాగరాజు, పెట్రోల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ పట్టణ ఉపాధ్యక్షుడికి ఎమ్మెల్యే సన్మానం

పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఇటీవల నూతనంగా ఎంపికైన వైఎస్సార్‌సీపీ పట్టణ ఉపాధ్యక్షుడు నాగరాజును పార్టీ కార్యాలయంలో అభినందించారు. దుశ్శాలువా, పూలమాలలతో సన్మానించారు.

చంద్రబాబు హామీలన్నీ జిమ్మిక్కులే

- ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- శ్రీపతిరావు పేటలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరిక



ఎమ్మెల్యే శిల్పా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన శ్రీపతిరావుపేట గ్రామస్తులు

ఆత్మకూరు: రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చే హామీలన్నీ జిమ్మిక్కులేనని వాటిని నమ్మవద్దని అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. గ్రామాల్లో వలంటీర్లు కావాలా..లేదా దళారులుగా ప్రజల నుంచి వసూలు చేసుకుని ప్రభుత్వ పథకాలు ఇచ్చే జన్మభూమి కమిటీ సభ్యులు కావాలా..? నిర్ణయించుకోవాలన్నారు. శనివారం మండలంలోని శ్రీపతిరావు గ్రామంలో టీడీపీ నుంచి భారీగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. దాదాపు 50 కుటుంబాలకు చెందిన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఇందులో షరీఫ్, రబ్బాని, ముర్తుజావలి, అబ్దుల్లా, రఫి, వలి, శ్రీరాములు నాయక్, శ్రీనునాయక్, వెంకటేశ్వరనాయక్, సోమరాజు, యునస, మస్తాన్, మంజులు , వారి కుటుంబానికి చెందిన సభ్యులు పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. అన్ని విధాలుగా కార్యకర్తలకు హామీగా ఉంటానని ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించారు.

జన్మభూమి కమిటీలకు.. వలంటీర్లకు తేడా గుర్తించాలి

తెల్లవారుజామునే ఇంటింటికి తిరిగి ఫించన్లు తీసుకువచ్చే వలంటీర్లు, ఫించన్లతో పాటు ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని, గతంలో టీడీపీలో డబ్బులు ఇస్తే తప్పా పథకాలు ప్రజలకు అందలేదని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అలాంటి దళారీ వ్యవస్థ చూసిన ప్రజలు, ప్రస్తుత వలంటీర్ల వ్యవస్థ గురించి ఆలోచించాలన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు రైతులకు రుణమాఫీ, మహిళలకు బంగారు రుణాలు, పొదుపు సంఘాల రుణాల మాఫీ లాంటి ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చలేదని చెప్పారు. పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న పథకాలతో ఎన్నో హామీలు ఇచ్చి, అన్నీ నెరవేర్చారని తెలిపారు. నియోజకవర్గంలోని టీడీపీ ప్రభుత్వంలో రూ.వెయ్యి మాత్రమే ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు అందితే తాము ఒక్కసారే రూ.29 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని రైతులకు అందించామని చెప్పారు.

సిద్ధాపురం ఎత్తిపోతల నుంచి నీరు..

తాము సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించామని, చెరువుల్లో నీటి నిల్వ ఉండడం వలన రైతులు పుష్కలంగా పంటలు పండిస్తున్నారని చెప్పారు. ఇటీవల శ్రీపతిరావు పేట గ్రామంలో పూరెగుడిసెలు కాలిపోవడం వలన రూ. 2 లక్షలు , మరొకరికి రూ.50 వేలు చొప్పున రుణాలు అందించామని చెప్పారు. రూ.10 లక్షలతో ఈద్‌గా కు కాంపౌండ్‌వాల్ మంజూరు చేశామన్నారు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందించామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్‌మీర్, రాజమోహన్‌రెడ్డి, గ్రామసర్పంచ్ వాణి, పుల్లారెడ్డి, ఎంపీటీసీ సుబ్బారెడ్డి, పుల్లారెడ్డి, శంకరయ్య, వీరాంజనేయులు, రమేష్, రాజశేఖర్, విజయచౌదరి, జయకృష్ణ, రాముడు, మౌలాలి, బాలస్వామియాదవ్, సురేష్, లక్ష్మిరెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

బండి ఆత్మకూరులో ఉరుసు నిర్వహణకు ఎమ్మెల్యే శిల్పా విరాళం

మహానంది: బండి ఆత్మకూరులో జరగబోయే హజరత్ సయ్యద్ నూర్ షావలి ఉరుసు నిర్వహణ కోసం నిర్వాహక కమిటీకి ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి రూ.10,000 విరాళం అందజేశారు. మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, యూత్ విభాగం అధ్యక్షుడు దీప్‌రెడ్డి, బాబురెడ్డి నాయకులు పాల్గొన్నారు.

మల్లన్న సేవలో తెలంగాణ హైకోర్టు జడ్జి



జస్టిస్ లక్ష్మీనారాయణ అలిసెట్టికి ఆహ్వానం పలుకుతున్న అధికారులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జున స్వామివార్లను తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ లక్ష్మీ నారాయణ అలిసెట్టి శనివారం దర్శించుకున్నారు. వీరికి ప్రధానాలయ రాజగోపురం వద్ద దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. అనంతరం వీరు స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో అర్చక వేదపండితులు ఆశీర్వచనాలు పలుకగా, అధికారులు స్వామివార్ల శేషవస్త్రాలు, లడ్డూప్రసాదాలను అందజేశారు.

ప్రజా చైతన్యంతోనే సీమ సమస్యల పరిష్కారం



రాయలసీమకు రక్ష అనే పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

నందికొట్కూరు: ప్రజల చైతన్యం ద్వారానే రాయలసీమ సమస్యలు పరిష్కారమవుతాయని రాయలసీమ ఐక్య వేదిక నాయకులు పాణి, భాస్కరరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జైకిసాన్ పార్కులో ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాయలసీమ నీటి ప్రాజెక్టులు.. భవిష్యత్తు కార్యాచరణ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. అనంతరం నీటిపై అవగాహన- రాయలసీమకు రక్ష అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. సదస్సులో ప్రజా సంఘాల నాయకులు కురుమూర్తి, రత్న ఏసేపు, రమేష్, రఘురామ్మూర్తి, నరసింహులు, కిషోర్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత

మహానంది: బుక్కాపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ హుసేన్ బాషా పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బుక్కాపురం గ్రామజ్యోతి యూత్ అధ్యక్షుడు డమాల చందు ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సాయం అందిచారు. రూ. 5వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులు, రూ.వెయ్యి నగదును షేక్ హుసేన్ బీకి అందించారు. మల్లేష్, ఎరగ్రుంట్ల చంద్ర, దేరంగుల శివరాం, మనోజ్ రాజ్, మౌలాలి, నారాయణమ్మ సహకారమందించారు.

పశు గ్రాసం దగ్ధం

పాములపాడు: స్థానిక మసీదు వద్ద పాములపాడుకు చెందిన రైతు వెంకటేశ్వర్లు కళ్లంలో రెండు ఎకరాల పశుగ్రాసం కొనుగోలు చేసి గడ్డిని వాము ఏర్పాటు చేశాడు. కాగా శనివారం గుర్తుతెలియని వ్యక్తులు ఆకతాయిల చేష్టలతో పశు గ్రాసం పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు ఫైర్ సిబ్బందికి అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. రైతుకు దాదాపు రూ.20,000 వరకు ఆస్తి నష్టం సంభవించిందని వాపోయారు.

సున్నిపెంటలో కేపీఎల్ లీగ్ పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శిల్పా కార్తీక్‌రెడ్డి

శ్రీశైలం ప్రాజెక్ట్: సున్నిపెంటలోని హైస్కూల్ గ్రౌండ్‌లో శనివారం శిల్పాకార్తీక్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకుని కేపీఎల్ లీగ్ పోటీలను ప్రారంభించారు. శ్రీశైలం మండలంలో పోటీల్లో పాల్గొంటున్న 27 క్రీడాజట్లకు ఉచితంగా క్రికెట్‌కిట్లను అందజేశారు.

వెలుగోడు: స్థానిక డిగ్రీ కాలేజీ క్రీడా మైదానంలో జరుగుతున్న కేపీఎల్‌లో శనివారం మ్యాచ్‌ను మేజర్ పంచాయతీ సర్పంచ్ వేల్పుల జయపాల్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

మహానంది: మహానంది మండల స్థాయిలో తిమ్మాపురం జిల్లా పరిషత్ పాఠశాల వద్ద జరిగిన క్రికెట్ పోటీల్లో బొల్లవరం జగన్ కృష్ణ, మసీదుపురం లయన్స్ జట్లు క్రికెట్‌లో తలపడగా మసీదుపురం జట్టు విజయకేతం సాధించింది. క్రీడాకారులకు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శరభారెడ్డి భోజనాలు ఏర్పాటు చేశారు.